తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
30 జనవరి 2026
పేజీలు : 8
Follow :



## సజావుగా సాగుతున్న నామినేషన్ల ప్రక్రియ..

○ కార్పొరేషన్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

వార్తా మెయిన్ పేజీలో

## మాట తప్పేది లేదు మడమ తిప్పేది లేదు!!

○ ఇచ్చిన మాట మేరకు సమ్మక్క సారలమ్మ జాతరకు నూతన కోటి రూపాయలతో,తారు రోడ్లు నిర్మాణం

○ భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలి.. ○ వనదేవతలు సమ్మక్క సరళమ్మలను దర్శించుకున్నపెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్,జనవరి 29(జనంసాక్షి):** మండలం లోని,నారాయణపూర్ గ్రామంలో గురువారం సమ్మక్క, సారలమ్మల జాతర మహోత్సవం సందర్భంగా గద్దెల పై కొలువ తీరిన వనదేవతలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావ్ మొక్కులు చెల్లిం చుకున్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అక్కడే కొలువై ఉన్న గోవింద రాజు, పడిగిద్ద రాజును ఎమ్మెల్యే విజయరమణ రావు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, నారాయణపూర్ గ్రామంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 1 కోటి రూపాయల నిధులతో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగింద ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చడమే తప్పా మాట తప్పేది లేదని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాతర కమిటీ కి ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్,మినుపాల ప్రకాష్ రావు,పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, శ్రీగి రి శ్రీనివాస్, పన్నాల రాములు, మండల రమేష్, దేవురేనేని సాగర్ రావు, కొండల్ రావు, మాధవ రావు.నాగేష్, తిరుపతిరావు, వార్డు సభ్యులు కల్లేపల్లి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మన్నించండయ్యా.. మహనీయులు..

వార్తా మెయిన్ పేజీలో



## గోల్డ్ మెడల్ సాధించిన శ్రావ్యంజలి



వార్తా లోపలి పేజీలో

## భక్తుల కోసం భారీ ఏర్పాట్లు

### కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని రేకుర్తి వనదేవతల జాతరను సందర్శించిన కమిషనర్

### కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.



**కరీంనగర్, జనవరి 29 (జనంసాక్షి) :** రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని నగర పాలక సంస్థ కమిషనర్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని రేకుర్తి వన దేవతల జాతరను గురువారం రోజు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించి నగరపాలక సంస్థ ద్వారా చేసిన ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. సమ్మక్క సాలమ్మ గద్దెల తో పాటు చుట్టు పరిసర ప్రాంతాల్లో వచ్చే భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సంధర్బంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... సమ్మక్క సాలమ్మ వన దేవతల జాతరలో భక్తుల కోసం అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. భక్తులు సమ్మక్క సాలమ్మ వన దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవాలని తెలిపారు. వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా గద్దెలను చేరేందుకు దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లు, జాతర పరిసర ప్రాంతం మొత్తం లైటింగ్ ఏర్పాటు, త్రాగు నీటి సౌకర్యం, తాత్కాలిక మరుదొడ్ల వసతి, చలువ పందిళ్ళు, తాత్కాలిక వసతి సౌకర్యం, పార్కింగ్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా బందోబస్తు, ఎక్కడ అపరిశుభ్రత లేకుండా పారిశుధ్య పనులు తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ లచ్చిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వనం నుంచి జనంలోకి..

○ ప్రత్యేక పూజలతో మినీ మేడారంలో దూసుకు వచ్చిన కనకవనం..

○ లక్షలాది భక్తులతో కిటకిటలాడుతున్న జాతర..

○ డప్పు చప్పులతో శివశక్తుల నృత్యాలు..



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక గోదావరినది ఒడ్డున 18వ జాతర జరుపుకుంటున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు కానీ విని ఎరుగని రీతిలో మేడారం జాతరను మరిపించే రీతిలో ఏర్పాటు చేసి భక్తుల రాకకై స్వాగతిస్తుంది ఈ 18వ జాతరకు ఒక ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇప్పటివరకు జరిగిన 17 జాతరలు 1992 నుండి ఫెర్రీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాటయింది ఆనాటి నుండి రోజురోజుకు బలపరుస్తూ భక్తుల రద్దీ పెరుగుతూ గద్దెల నిర్మాణంలో మార్పులు చేర్పులు జరుగుతూ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఒక యుద్ధ ప్రాతిపదికన ప్రతి రెండేళ్లకు ఒకసారి కొనసాగిస్తూనే వస్తుంది ఇటీవల గోదావరి నీరు బ్యాక్ వాటర్ పూర్తి స్థాయిలో నిండి ఈ సమ్మక్క సారలమ్మ గద్దెలన్నీ మునిగిపోయి వంపు ప్రాంతాల గురి కావడంతో ఈ శాశ్వత నూతన నిర్మాణ పనులను చేపట్టాలని ఆ సమవ్వసారుల తల్లులు మా రామగుండం నియోజకవర్గం రాజన్న మన అందరి ప్రియతమ నేత ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రోత్సహించి ఒక్కసారి గద్దెల నిర్మాణం పనులు చూసి ఎలాంటి ఇబ్బందులకు లేకుండా నాకు భక్తుల సౌకర్యాలు కల్పించండి అని సూచించిన ప్రకారంగా వెంటనే నాకు మక్కాన్ సింగ్ స్పందించి సింగరేణి యాజమాన్యంతో నాలుగున్నర కోట్లు ఎన్టిపిసి కార్పొరేషన్ తో మొదలకోట్లు తను స్వయంగా కోటి రూపాయలు ఖర్చు చేసి ఆ తల్లి ని 17 సార్లు కొలిచిన రీతి కంటే ఎక్కువ స్థాయిలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించుకొని మూడున్నర మాసాలు జాతర కమిటీతో సంబంధిత పరిశ్రమల యాజమాన్తో చర్చించి అవిరామ కృషిచేస్తూ 24 గంటలు తాను నిద్రపోకుండా తన అనుచరులను కూడా నిద్రపోనివ్వకుండా సంబంధిత సమస్యలను అలసిపోకుండా పనులు చేయించి ఈనాడు ఉత్తర తెలంగాణ జిల్లాలలోని గోదావరినది ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతర మినీ మేడారంలో వెల్లి విరిసిందని చెప్పుకోవడం హర్షినియం. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఈవో కాంతారెడ్డి, పూజా కమిటీ మోక్క రాజయ్య, ముదారి రామచందర్, మురారి నగేష్, గుండబోయిన వెంకన్న, గుండబోయిన భూమయ్య, సమ్మక్క సారలమ్మ పి ఆర్ ఓ పారుపల్లి రాజలింగం, అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే గ్రామాల భవిష్యత్ దుండ్రపల్లిలో నూతన వాలీబాల్ కోర్టు ప్రారంభం



**బోయిన్ పల్లి జనవరి 29(జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం లోని దుండ్ర పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును సర్పంచ్ జంగం అంజయ్య ఉపసర్పంచ్ గంగారెడ్డి వార్డ్ మెంబర్ లు కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తే శారీరకంగా, మానసికంగా బలపడటమే కాకుండా క్రీడారంగంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మెరుగవుతాయని ఆయన అన్నారు.గ్రామస్థాయిలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకునేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వార్డ్ మెంబర్ ఎండి యూసుఫ్, వంశీకృష్ణ, శేఖర్ రెడ్డి శ్రీధర్ శ్రీనివాస్ రెడ్డి సందీప్ రెడ్డి, అనిల్, జలపతి, రాజు రెడ్డి, అనిల్, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## సంగీత కుటుంబానికి న్యాయం చేయాలి: రవీందర్

### 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి: ఎమ్మార్పీఎస్



**పెద్ద కొడప్‌గల్ జనవరి 29 (జనంసాక్షి):** సంగీత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలనీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు సాయిలు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. బొర్లం గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సంగీత ప్రిన్సిపల్ నిర్లక్ష్యంతో మృతి చెందడం తీవ్రంగా ఖండించదగిన విషయమని పేర్కొన్నారు. సంగీత కుటుంబానికి ప్రభుత్వం కేవలం 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం సరైన న్యాయం కాదని, తక్షణమే 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారందరిపై స్పెషల్ కమిటీతో సమగ్ర విచారణ జరిపించి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. దళిత విద్యార్థులకు చదువుకునే అవకాశాలు కల్పించాల్సిన గురుకులాల్లోనే ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని, దళిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎమ్మార్పీఎస్ ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. న్యాయం జరగని పక్షంలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో భారీ ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రవీందర్, ఉపాధ్యక్షులు బలరాం, సీనియర్ నాయకులు అంబయ్య, హన్మండ్లు, మారుతి, యూత్ అధ్యక్షులు రవి, శివయ్య, పిరయ్య, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రహీం ను పరామర్శించిన పలువురు నాయకులు



**గంభీరావుపేట జనవరి 29 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ ఎస్ కేబుల్ టీవీ న్యూస్ విలేకరి అబ్దుల్ రహీం ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ రావు , తోపాటు బిసి సంఘాల రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు, తోపాటు సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజనర్సింహారెడ్డి, పరామర్శించారు, ఇటీవల రహీం తల్లి మృతి చెందారు, ఈ విషయం తెలుసుకొని తన ఇంటికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ రావు , బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు రాజనర్సింహారెడ్డి వచ్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. అబ్దుల్ రహీం కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబానికి మనిధైర్యం కల్పించారు,

## గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి పుట్టినరోజు వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, జనవరి 29, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి ప్రధాన కూడలి వద్ద కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ నుండి సామాన్య కార్యకర్తగా ఎదిగి 35 సంవత్సరాల కాంగ్రెస్‌లో క్రీయాశీలగా పనిచేసుకుంటూ గతంలో దివంగనేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆయన సిన్సియారిటీని మెచ్చుకొని సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, టీపీసీసీ నుండి ఎన్నో పదవులు దక్కించుకున్నారన్నారు. జిల్లా అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ ఆయన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టిన తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర వాక్స్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజమతుల్లా హుస్సేన్ కృషితో జిల్లా అధ్యక్ష పదవి దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్.కె సాహెబ్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు గోగురి శ్రీనివాస రెడ్డి, గుర్రపు రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్రి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ముక్క శంకర్, గుర్రాల సత్తిరెడ్డి, దాసరి శ్రీనివాస్, అందె ఎల్లయ్య, అందె బాబయ్య, సోషల్ మీడియా కార్యకర్త ఇలియాస్ బాబా, పెండల శంకర్ రెడ్డి, పందిళ్ళ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన

### ఎస్ఐ ఆవుల తిరుపతి



**వీణవంక జనవరి 28 (జనం సాక్షి)**వీణవంక తెలుగు రెండు రాష్ట్రాలలో మరో గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర పోస్టర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఆవిష్కరిస్తున్న వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ నేటియువతరం లుక్ రీడింగ్ వీడి బుక్ రీడింగ్ బాట పట్టాలని,సామాజిక మాధ్యమాలలో తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని గంజాయి,డ్రగ్స్ లాంటి వివిధ రకాల మత్తు పానీయాలకు అలవాటు పడకుండా పుస్తకాలవైపు దృష్టి మళ్లించి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు.వచ్చేనెల ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులోపారంభమై అమరావతిలో ముగియనున్న బస్సు యాత్రలోయువతరం,పుస్తక ప్రియులు,పాఠకులు పెద్దఎత్తున పాల్గొని ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కవి, గాయకులు,అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మయ్య,గ్రంథాలయం ఉద్యమం కమిటి కరీంనగర్ సభ్యులు తోడేటి చందు,దరిపెల్లి మురళి,ముద్దసాని శ్రీనివాస్,రాయణవేణి సతీష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ



**చొప్పదండి ,జనవరి 29 (జనం సాక్షి):** ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల అధికారులను ఆదేశించారు.చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు స్పష్టంగా వివరించాలని తెలిపారు. చొప్పదండి వార్డు స్థానాలకు అప్పటివరకు దాఖలైన నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు నామినేషన్ పత్రాలను పరిశీలించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఉన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత పై అవగాహన సదస్సు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29 (జనం సాక్షి)**జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కుప్రియల్ లో ని మహాత్మ గాంధీ జ్యోతిబా పూలే పాఠశాల నందు రహదారి భద్రతపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ఇర్షాద్, కృష్ణ తేజ మరియు రఫీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాదచారులుగా, బస్సులు మరియు ఇతర వాహనాలలో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సరళమైన భాషలో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 14వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నా!!ఆశీర్వదించండి



**సుల్తానాబాద్,జనవరి 29(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పద్మ అబ్బయ్య గౌడ్ పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు.శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఆశీస్సులతో 14వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు ప్రారంభించామని, యూరియా కొరత సమయంలో ఎమ్మెల్యే విజయ రమణారావుతో మాట్లాడి 385 బస్తాలు రైతులకు అందించడం జరిగిందని,14వ వార్డులో పోచమ్మ వాడ కి సరిగ్గా కరెంటు సరఫరా లేకపోతే కరెంట్ బుడ్డిలు పెట్టించడం అలాగే ఆదర్శ్ నగర్ లో కూడా కరెంట్ సరఫరా సరిగ్గా లేదని అక్కడ కూడా కరెంట్ బుడ్డిలు పెట్టించడం జరిగింది అలాగే స్మశాన వాటికలో స్మశాన వాటిక దారిలో స్తంభాలు వేయించి లైట్స్ పెట్టించి మీటర్ కరెంట్ అందించడం జరిగిందని, 14వ వార్డులో కరెంట్ స్తంభాలు కూడా వేయించడం జరిగింది పూసాల ఊరిలో కోతుల బెడద ఎక్కువ ఉండడం వల్ల మున్సిపల్ అధికారులతో మాట్లాడి కోతులను పట్టించడానికి బోన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 14వ వార్డులో ఇళ్ళు లేని వారు చాలా మంది ఉండడం తో ఎమ్మెల్యే తో మాట్లాడి అన్ని వార్డుల కంటే ఎక్కువగా 23 మందికి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించడం జరిగింది మళ్లీ ఏప్రిల్ లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో చింత పంపుల నుండి రంగయ్య కుంట మీదుగా ర్యాకల్ దేవ్ పల్లి కట్టవరకు ర్యాకలదేవ్ పల్లి ఆర్ అండ్ బి వరకు జంగల్ కటింగ్ చేయించినట్లు తెలిపారు. మొ రం పోయడాని ఎమ్మెల్యే విజయ రమణారావు హామీ ఇవ్వడం జరిగింది అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తినీ అని ఎన్నికల సమయంలో వచ్చి వెళ్ళే నాయకుడిని కాదు అని పద్మ అబ్బయ్య గౌడ్ తెలిపారు

## నాలుగో వార్డ్ బిజెపి అభ్యర్థి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు



**సుల్తానాబాద్,జనవరి 29(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని నాలుగవ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ గురువారం స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి నాలుగో వార్డ్ కౌన్సిలర్ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తున్న తనను ఈ ఎన్నికల్లో నాలుగో వార్డు బిజెపి అభ్యర్థిగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని నాలుగో వార్డ్ అన్ని వర్గాల ప్రజలను కోరారు.మూడవ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా కందునూరి సమత కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. రెండవ వార్డ్ నుండి బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా కుకట్ల నాగరాజు నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమాలలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి అశోక్ రావు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి,మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, లంక శంకర్,కామణి రాజేంద్రప్రసాద్,చాతురాజ్ రమేష్,ఎర్రం శెట్టి మునిందర్,పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు కోసం ఫిబ్రవరి 12న సమ్మె



సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు

**సుల్తానాబాద్,జనవరి 29(జనంసాక్షి) :** గురువారం కాట్నపల్లి బస్టాండ్ వద్ద ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గత 100 సంవత్సరాలుగా భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు నష్టం చేస్తూ, యాజమాన్యాలకు, పెట్టుబడుదారులకు లాభం చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చిందని, వీటి మూలంగా సమ్మె హక్కు నిర్వీర్యం కావడం, పనిగంటలు 12 గంటలకు పెరగడం, వేతనాల పెంపు, కార్మికుల సంక్షేమం లేకుండా పోతుందని, కార్మికులపై పని భారం, అభద్రత పెరుగుతుందని, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ అసాధ్యం అవుతుందని అన్నారు. అందుకని కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే ప్రమాదకరమైన లేబర్ కోడ్ల రద్దు చేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక, సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె చేయాలని పిలుపునిచ్చాయని,అందులో భాగంగా జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో రైస్ మిల్ ఆపరేటర్స్, గుమస్తాలు, లారీ డ్రైవర్స్, మహిళా కార్మికులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, రైస్ మిల్ గుమస్తాల యూనియన్ అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌండ్ల బ్రహ్మ చారి, పురం హరి కిషన్ రావు, బండారి స్వామి, సుధాకర్ రావు, తిరుపతి, మహేందర్, రాజేశం, కొమురయ్య, సతీష్, కుమార్, రాజేశం, శోభన్, శీను, లక్ష్మి రాజాం, తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అంతటి పుష్పలత రెండు సెట్ల నామినేషన్ దాఖలు



**సుల్తానాబాద్,జనవరి 29(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మాజీ సర్పంచుల పోరం జిల్లా అధ్యక్షురాలు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో 10వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పదవ వార్డును కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, అభివృద్ధి సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పదవ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని, సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు నిరంతర మంచినీటి సరఫరా తో పాటు పారిశుధ్యం ఇంటింటికి ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో పదవ వార్డును జిల్లాలోనే ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ పదవ వార్డు ప్రజలను కోరారు.

## ఆరు క్యూబిక్ మీటర్ల నిల్వ ఉంచిన 380 బ్యాగుల ఇసుక వేలం ప్రకటన: తహసిల్దార్ బషీరుద్దీన్



**సుల్తానాబాద్,జనవరి 29(జనంసాక్షి) :** మండలంలోని కదంబ పూర్ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ఆరు క్యూబిక్ మీటర్ల,380 బ్యాగుల అక్రమ ఇసుక తహసిల్దార్ కార్యాలయంలో ఉన్నటువంటిది తేదీ ఫిబ్రవరి 2న, ఉదయం 11 గంటలకు వేలం వేస్తున్నట్లు తహసిల్దార్ బసీరుద్దీన్ తెలిపారు. ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బసీరుద్దీన్ సూచించారు.

## చికోడ్ గ్రామంలో పైప్ లైన్ లీకేజీ



**ముస్తాబాద్ జనవరి 29 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం చికోడు గ్రామంలో గత కొన్ని రోజుల నుండి గ్రామపంచాయతీకి సంబంధించిన ప్రజలకు ప్రతి ఇంటికి నల్ల ద్వారా అందించేటువంటి పైపులైను లీకేజీ మరమ్మతులకు కరువైపోయింది. మిషన్ భగీరథ వాటర్ రావు ఇటు గ్రామపంచాయతీ పైప్ లైన్ లీకేజీ వల్ల గ్రామస్తులు మంచినీటి కాలుష్యం వల్ల అనారోగ్యం గురిఅతమేమో అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ కార్యదర్శి వెంటనే మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## మూడవ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా కందునూరి సమత కుమార్ నామినేషన్ దాఖలు చేశారు



**సుల్తానాబాద్,జనవరి 29(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా కందునూరి సమత కుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా కందునూ రి సమత కుమార్ మాట్లాడుతూ, మూడవ వార్డు ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కందునూరి సమతా కుమార్ కోరారు. మూడవ వార్డులో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని, సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు నిరంతర మంచినీటి సరఫరాతో పాటు పారిశుధ్యం వంటి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే మూడవ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని కందునూరి సమతా కుమార్ స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ లో చేరిన చొప్పరి అంజలి అరుణ్ కుమార్

### పార్టీ కండువా వేసి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్,జనవరి 29(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని 15వ వార్డుకు చెందిన చొప్పరి అంజలి కరుణాకర్ గురువారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో తన అనుచరులతో కలిసి చేరగా, పార్టీ కండువా వేసి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.వారి వెంట మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి గుణపతి వేయి కండ్ల నరేందర్, యువ నేత పురం రమణ,పూసాల కృష్ణ చారి,కనుక భూషణం తదితరులు పాల్గొనగా,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

## 14వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగాగుర్రాల స్వప్న శ్రీనివాస్ నామినేషన్ దాఖలు

**సుల్తానాబాద్,జనవరి 29(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గుర్రాల స్వప్న శ్రీనివాస్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా గుర్రాల స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్ గా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశానని, తిరిగి మరోసారి కౌన్సిలర్ గా గెలిపిస్తే 14వ వార్డును మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని గుర్రాల స్వప్న శ్రీనివాస్ స్పష్టం చేశారు. తాను ప్రజల పక్షాన నిలబడే వాడినని, అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గుర్రాల స్వప్న శ్రీనివాస్ కోరారు. 14వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు నిరంతర మంచినీటి సరఫరాతో పాటు పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామని గుర్రాల స్వప్న శ్రీనివాస్ తమ ఆశాభావాన్ని చేశారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత పై అవగాహన సదస్సు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29 (జనం సాక్షి)**జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కుప్రియల్ లో ని మహాత్మ గాంధీ జ్యోతిబా పూలే పాఠశాల నందు రహదారి భద్రతపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ఇర్షాద్, కృష్ణ తేజ మరియు రఫీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాదచారులుగా, బస్సులు మరియు ఇతర వాహనాలలో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సరళమైన భాషలో విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు,ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూషణరావుపేటలో మారు దుర్గమ్మ బోనాల పండగ



**కథలాపూర్, జనవరి 29(జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని భూషణ రావుపేట గ్రామంలో గురువారం రోజున అంగరంగ వైభవంగా మారు దుర్గమ్మ బోనాల పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు బోణం అమ్మవారికి ఊరేగింపుగా డబ్బు చప్పుల మధ్యలో అమ్మవారికి బోనం సమర్పించడం జరిగింది. మరియు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాధం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# నామినేషన్ కేంద్రాల పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 29 (జనంసాక్షి)**మున్సిపల్ ఎన్నికల క్రమంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాలను జిల్లా మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ గురువారం పరిశీలించారు.హెల్ప్ డెస్క్,నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అయన వెంట వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, నోడల్ అధికారులు గీత,నవీన్ కుమార్, భారతి,మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టీపీఓ అన్సార్ ఉన్నారు.

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన అదనపు కలెక్టర్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా ఐడీఓసీ భవనంలోని 21వ గది నంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ మీడియా కేంద్రాన్ని గురువారం స్థానిక సంస్థల అదనపు ఎన్నికల అధికారి మధుమోహన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోజువారీ వివిధ దినపత్రికలు,చానళ్లలో ప్రసారమయ్యే పెయిడ్ న్యూస్‌ను గుర్తించి, వాటిని సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళి ప్రకారం మీడియా పర్యవేక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల, ఉర్దూ మైనారిటీ అధికారి మహ్మద్ అర్షద్ అలీ, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29 (జనం సాక్షి)**నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని,జిల్లాలో ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని,సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, మనోభావాలు కించపరిచే పోస్టులపై కఠిన చర్యలు తీసుకుంటామని,శాంతిభద్రతల విషయంలో రాజీ లేదని ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని,జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర అన్నారు.మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గురువారం సందర్శించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, బారికేడ్లు మరియు పోలీస్ బందోబస్తును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మంది రావడం, నినాదాలు చేయడం లేదా ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయడం, ఇతరుల మనోభావాలను కించపరిచేలా పోస్టులు పెట్టడం లేదా



మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా కార్యాలయములో ప్రత్యేక బృందం ప్రతి పోస్టును నిశితంగా గమనిస్తుందని తెలియజేశారు.జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఎస్పీ పునరుద్ఘాటించారు. శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై ఉపేక్షించే ప్రసక్తే లేదని, ప్రజలు లేదా అభ్యర్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ నామినేషన్ కేంద్రాల పరిశీలన కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్హెచ్ఓ శ్రీహరి, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


## కొనసాగుతున్న లక్ష్మీనరసింహస్వామి

### జాతర బ్రహ్మోత్సవాలు



**ఎడపల్లి, జనవరి 29 ( జనంసాక్షి )** : దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన జాన్కంపేట్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు జాతర బ్రహ్మోత్సవాల అంకురం జరుగగా గురువారం స్థపనము, పుణ్య వాచనము, మాతృక పూజ, రక్షాబంధనం, అంకురార్పణం, మృచ్ఛనీగ్రహణం హారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి గింజుపల్లి వేణు, అధికారి రఘు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండల ప్రెస్ కమిటీ రద్దు



DATE: 28-01-2026

ఎడపల్లి మండల ప్రెస్ క్లబ్ కమిటీ రద్దు

**ఎడపల్లి, జనవరి 28 ( జనంసాక్షి )** : ఎడపల్లి మండల ప్రెస్ కమిటీ నూతన కార్యవర్గం బుధ వారం రద్దు అయిం ది. ఈ మేరకు నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కదం ప్రకాష్ రావును తొలగించడ ంతో పాటు నూతన కమిటీ రద్దు అయినట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గత సంవత్సరం సెప్టెంబర్ మూడవ తేదీన ఎడపల్లి మండల ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్న విషయం తెలిసిందే. అయితే నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కదం ప్రకాష్ రావు కమిటీ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో అతన్ని పదవి నుండి తొలగించినట్లు సభ్యులు స్పష్టం చేశారు. నూతన కమిటీ రద్దు అయినందున భవిష్యత్తులో కమిటీతో సంఘ సభ్యులు ఎలాంటి సంబంధం లేకుండా కొనసాగుతారని వారు వివరించారు. గత అధ్యక్షుడిపై ఆరోపణలు రావడంతో సంఘ సభ్యులు తమదైన శైలిలో విచారణ చేపట్టి సదరు అధ్యక్షుడు చేసిన పనులు బహిర్గతం కావడంతో నూతనంగా ఏర్పడిన కమిటీ రద్దు చేసినట్లు సమాచారం. ఈ మేరకు కమిటీ సభ్యులు మాల పోశెట్టి, భుజంగం లింగం, జక్కం రాజ్ కుమార్, జగన్, విజయ్ గౌడ్, ఎం శేఖర్ గౌడ్, కె గంగా శేఖర్, సతీష్, రవి నాయక్, గంగాధర్, దయాకర్ తదితరులు మూకుమ్మడిగా సంతకాలు చేసి నూతన కమిటీని పూర్తిగా రద్దు చేశారు. అయితే కమిటీ ఏర్పడి కేవలం మూడు నెలల్లోనే రద్దు కావడం మండలంలో చర్చనీయ అంశంగా మారింది.

## పాఠశాలలో విద్యార్థుల మాక్ పార్లమెంట్



**వేములవాడ రూరల్, జనవరి 29 (జనంసాక్షి):** పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ హన్మాజిపేట పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులచే మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ప్రజాస్వామ్యం అనేది అత్యుత్తమ ప్రభుత్వ విధానమని, దీని గురించి రేపటి భావి భారత పౌరులైన విద్యార్థుల కు అవగాహన కల్పించడం, వారిని ప్రత్యక్ష భాగస్వాములు కల్పించడం ఈ మాక్ పార్లమెంట్ నిర్వహణ యొక్క ఉద్దేశమని ఆయన తెలిపారు. విద్యార్థులు ప్రతిపక్ష సభ్యులుగా ప్రశ్నలు, విమర్శలకు అధికార పక్షంగా అంతే ధీటుగా సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా సోషల్ మీడియావల్ల విద్యార్థులు తీవ్ర దుష్పరినామాలు ఎదుర్కొంటున్నందున 15 సంవత్సరాల లోపు విద్యార్థులకు సోషల్ మీడియా ను నిషేదించాలనే బిల్లును సభ మూజువాణి ఓటు తో ఆమోదించింది. మాక్ పార్లమెంట్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ జంకె మధు, వార్డు సభ్యులు మనోజ్, ఏఏపిసి చైర్మన్ జంకె లావణ్య మల్లేశం, చిలుక ప్రభాకర్,విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిసిటి ఏ క్యాలెండర్ ఆవిష్కరణ



**వేములవాడ రూరల్, జనవరి 29 (జనంసాక్షి):**వేములవాడ రూరల్ పరిధిలోని నూకలమర్రి ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి లోకిని కిషన్ బిసిటిఏ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసిటిఏ జిల్లా అధ్యక్షులు పులి రామ్ గోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పెండింగ్ డి ఎ, జీపీఎఫ్, సరెండర్ నిధులను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

**గోదావరిఖని, జనంసాక్షి :**మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ మైనారిటీ అభ్యర్థులకు అకౌంటు అసిస్టెంట్ యుసింగ్ టాలీ, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, డిజిటల్ మార్కెటింగ్ కోర్సులలో 3 నెలలపాటు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీస్ ముస్లిం, సిక్కు, జైన్స్, బుద్దిస్ట్, పార్సిన్ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండి 18 ఏళ్ల నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 3 తారీకు లోపు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. కలెక్టరేట్ రూమ్ నెంబర్ 232 సమర్పించాలన్నారు. ఫోన్ నెంబర్ 08728 222266 సంప్రదించాలన్నారు.

**గోదావరిఖని సెంటర్ ద్వారా దరఖాస్తులు...**

గోదావరిఖని గౌతమి నగర్ లో ఉన్న బ్రాంచి అనైత్య ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సెంటర్ లో దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని సెంటర్ డైరెక్టర్ రోహిణి మేడమ్ తెలిపారు. గౌతమి నగర్, కే సి పుల్లయ్య టెక్నో స్కూల్ సమీపం వివరాలకు 630 2957 525 సంప్రదించాలన్నారు.

## బోధన్ మున్సిపాలిటీలో 72 నామినేషన్లు



**బోధన్, జనవరి 29 ( జనంసాక్షి ) :** బోధన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియలో భాగంగా గురువారం 72 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ మేరకు వివిధ పార్టీలకు చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, బోధన్ ఏసిపి శ్రీనివాస్, పట్టణ సిఐలు తదితరులు పర్యవేక్షించగా శాంతి యుత వాతావరణంలో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

## సింగిరెడ్డిపల్లిలో జరిగిన క్రికెట్ పోటీల విజేత పవన్-11 టీం



**రామగిరి, జనంసాక్షి29** :రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి లో జరిగిన క్రికెట్ పోటీలలో పవన్-11 టీం విజేతగా నిలిచింది. గత పది రోజులుగా హుషారుగా సాగుతున్న క్రికెట్ పోటీలు గురువారం ప్రశాంత వాతావరంలో ముగిసాయి. ఫైనల్ పోటీలలో బబ్లు-11 టీం మరియు పవన్-11 టీమ్ పోటీ పడగా పవన్-11 టీం విజేతగా నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జల్లారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీపతి అరుణ్ నిలిచారు. ఈ కార్యక్రమంలో చందనాపూర్ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వరరావు , 5వ వార్డు సభ్యులు కుమ్మరి స్వామి, జల్లారం గ్రామ శాఖ అధ్యక్షుడు తోడేటి శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొరకొప్పుల సదానందం, జల్లారం 3వ వార్డు సభ్యులు మారగోని అజయ్ 9 వ వార్డు సభ్యులు గోసిక సంతోష్ ,కొయ్యడ శంకర్ మరియు తోట కుమార్ పాల్గొన్నారు

## మంథని మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ డైరెక్టర్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మునిసిపల్ సాధారణ ఎన్నికల నామినేషన్ సెంటర్స్, ఎన్నికల ఏర్పాట్లను గురువారం జాయింట్ డైరెక్టర్, ఎన్నికల పరిశీలన అధికారి కె.పద్మజ రాణి పరిశీలించారు. మునిసిపల్ కమిషనర్ మనోహార్ రెడ్డి కి తగు సూచనలు చేశారు.

## సాలూరలో ఫిజియోథెరపీపై అవగాహన సదస్సు



**బోధన్, జనవరి 29 ( జనంసాక్షి ) :** జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ నిజామి ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో గురువారం సాలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఫిజియోథెరపీపై అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రజలకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి ఫిజియోథెరపీ పట్ల అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ స్పష్టం చేశారు. చేశారు. ఉన్నత స్థాయి వైద్య సేవలను మండల స్థాయికి చేరవేయాలనే ఉద్దేశంతో, సంస్థ ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొని తగు సూచనలు చేశారు. గ్రామాల్లో ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంచడంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్రను ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ మద్దిలేటి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూ మంథనిలో రెడ్ క్రాస్ రక్తదాన శిబిరం



**జనం సాక్షి 29రామగిరి:**జేఎన్టీయూ మంథని కళాశాల ప్రాంగణంలో ఈరోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణు వర్ధన్ గారు మాట్లాడుతూరక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని,ముఖ్యంగా అత్యవసర వైద్య అవసరాలకురక్తనిల్వలు ఎంతో అవసరమని, ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయాలని వారు సూచించారు.. వైస్ ప్రిన్సిపాల్ ఎ. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం మహాదాన మని, సమాజహితానికి ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తలు కదాసిసదానందం,ఇందారంవిద్యార్థి వాలంటరీలు పాల్గొన్నారు

## ఆర్మూర్‌లో నారాయణ పాఠశాల ఒలంపియాడ్ బ్రాంచ్ ప్రారంభం

**ఆర్మూర్, జనవరి 29 (జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలో నారాయణ ఒలింపియాడ్ బ్రాంచ్ ను నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.రమ దేవి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ విద్య సంస్థలూ గ్రామ విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తున్నాయని, విద్యార్థు?లకు సౌకర్యాలను కల్పించడంలో ముందంజలో ఉంటుందన్నారు. విద్యార్థులకు ఈ టెక్నో స్కూల్ తో పాటు ఒలంపియాడ్ బ్రాంచ్ ను పట్టణ ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జోన్ ఏజీఎం శివాజీతో పాటుగా జీఎం,డీజీఎం ,ఏజీఎంలు, హెచ్ ఆర్,ఆర్ అండ్ హెడ్,జెడ్ సి.ఓస్,ప్రిన్సిపాల్ రజని,డీన్స్ పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి: ఎంపీడీవో



**పెద్ద కొడప్గల్ జనవరి 29 (జనంసాక్షి):** రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పెద్ద కొడప్గల్ ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తాగునీటి సరఫరాలో సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా అందని ప్రాంతాలను గుర్తించి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## రెండో రోజు భారీగా నామినేషన్ల దాఖలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రెండో రోజు భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొత్తం 13 వార్డుల గాను మొదటిరోజు బుధవారం 13 నామినేషన్లు దాఖలు కాగా, రెండో రోజు గురువారం 51 నామినేషన్లు, మరో 5 డబుల్ సెట్ నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల పర్వానికి శుక్రవారం చివరి రోజు కావడంతో ఈరోజు భారీగా నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలున్నాయి.

# కొలువుదీరిన సమ్మక్క



**చొప్పదండి, జనవరి 29( జనం సాక్షి ):**చొప్ప దండి ,ఆర్నకొండ , రాగంపేట, గుమలా పూర్, గ్రామాలలో గురువారం సాయంత్రం సమ్మక్క దేవత గద్దకు చేరింది. మండలంలోని ఐదు గ్రామాలలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ వేడుకలలో భాగంగా మేదారం కోయదొరల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి సమ్మక్క దేవతను గద్దెపైకి తీసుకువచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని భక్తులు నిలువెత్తు బంగారం సమర్పించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండాఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు .మనలో నుంచి జనంలోకి వచ్చిన సమ్మక్క సారలమ్మ దేవతలకు భక్తులు వేలాది సంఖ్యలో వచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## బోధన్ మండలంలో ఘనంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు



**బోధన్, జనవరి 29 ( జనంసాక్షి ) :** బోధన్ మండలంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతం మరియు 18 సంవత్సరాలలోపు యువతీ?యువకులకు బోధన్ మండలం కల్దుర్కి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలు గురువారంతో ముగిసాయి. ఈ క్రీడా పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, కోకో, అథ్లెటిక్స్ తదితర విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోధన్ ఎంపీడీవో కిషోర్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్యలు మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వివరించారు. యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషోర్, ఎంఈఓ నాగయ్య, పిడి సంగీత్ రావు, పీడీ సునీత, పీఈటీ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, గ్రామ యువకులు మరియు పెద్దలు పాల్గొన్నారు.

### ఒక కుటుంబం కన్నీళ్లకు తుడుపుగా?

# ఉపాధ్యాయ లోకానికి అండగా

### రాష్ట్ర బాధ్యులు జూకంటి బాపు రెడ్డి



**సదా శివనగర్ జనవరి 29( జనంసాక్షి)**
ఒక ఉపాధ్యాయుడు ఇక లేడన్న వార్త వినిపించిన క్షణం నుంచి, ఆ ఇంట్లో భవిష్యత్తు భయంగా మారుతుంది....అలాంటి అంధకారమైన వేళలో, ×"మీరు ఒంటరిగా లేరు" అని నిశ్శబ్దంగా చెప్పే ఒక మనసు ఉంది? అదే పీఆర్టీయూ సంఘం రాష్ట్ర బాధ్యులు శ్రీ జూకంటి బాపు రెడ్డి గారి మనసు.కామారెడ్డి జిల్లాలో అఖూ ఉపాధ్యాయుడు అకాలంగా కన్నుమూసిన ప్రతిసారి, ఆ కుటుంబం ఎదుర్కొనే వేదనను తన గుండెల్లో వేసుకుని, తనవంతు సహాయంగా అఖూ ఉపాధ్యాయులకు రూ.5,000/- అందిస్తూ జూకంటి బాపు రెడ్డి గారు భరోసాగా నిలుస్తున్నారు.అది ఒక పెద్ద మొత్తం కాకపోవచ్చు? కానీ అది ఒక తండ్రి లేని ఇంటికి ఇచ్చే ధైర్యం..ఒక తల్లి కళ్లలోని భయాన్ని తుడిచే ఓ చేయి...ఒక పిల్లవాడి భవిష్యత్తుకు వెలిగించిన చిన్న వెలుగు.పదవులు మాటల్లో ఉంటాయి? కానీ మానవత్వం చేతలలో కనిపిస్తుంది. సంఘ బాధ్యతలు కేవలం వేదికలకే పరిమితం కాకుండా, కన్నీళ్ల మధ్య నిలబడి ఆ కుటుంబాన్ని ఆలింగనం చేసుకునే హృదయం జూకంటి బాపు రెడ్డి గారిది.ఈరోజు పిట్లం మండలం ఓఖఖూ చిన్న కొడప్గల్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అఖూ ఉద్యోగి కాశమణి మేడం గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది...ఈరోజు వారి స్వగ్రామంకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు ?5000/- ఇవ్వడంబాధలో ఉన్న కుటుంబాలకు ఓ చేయి చాచే ఈ సేవ, డబ్బుతో కొలవలేనిది. అది ఒక మనిషి మరో మనిషికి ఇచ్చే ప్రేమ, భరోసా, మనోధైర్యం. ఉపాధ్యాయ సమాజానికి ఇలాంటి మనసున్న నాయకుడు దొరకడం నిజంగా అదృష్టం.జూకంటి బాపు రెడ్డి గారు చేస్తున్న ఈ మానవతా సేవలు? కాలం గడిచినా కుటుంబాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి.ఈ కార్యక్రమంలో దాత జూకంటి బాపు రెడ్డి గారితో పాటు పిట్లం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బన్సీలాల్ గారు నారాయణ గారు,నా నగర్ ప్రధాన కార్యదర్శి బసంత్ గారు,రాష్ట్ర బాధ్యులు బిల్య గారు,సహేందర్ గారు, రాందాస్ గారు,బాలకిషన్ పాల్గొన్నారు.



### రెండో రోజు నామినేషన్లు వేసిన

## వివిధ పార్టీల అభ్యర్థులు

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 29 (జనంసాక్షి) :**
పట్టణములో ఏర్పాటు చేసిన కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా గురువారం 7 డివిజన్‌లలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్ వేశారు. రెండో రోజు దాఖలైన నామినేషన్లు 14లో భూక్య లింగంనాయక్, బదావత్ శంకర్‌నాయక్, 15లో బత్తిని స్వరూప శ్రీనివాస్, బుర్ర శశికళముత్యాలు, 16లో గడ్డం భాగ్యలక్ష్మీ తిరుపతి, రంగిశెట్టి అండాలువెంకన్న, కడారి స్వరూపలింగయ్య, 17లో మూకిరి ద్వారకారాణిరాజు, వేల్పుల సుప్రజ, అనుము స్వరూపరాములు, 19లో దాసరి భాగ్యబాలరాజు, బాదే అంజలీదేవీ భూమయ్య, 20లో కొమ్ము గట్టయ్య, బండ రమేష్ రెడ్డి, మల్లారెడ్డి తిరుపతి రెడ్డి, చొప్పరి లక్ష్మీనారాయణ తదితరులు నామినేషన్లు వేశారు. ఈ నామినేషన్ల పక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పలు డివిజన్‌లలో ప్రధాన పార్టీల మధ్య పోటీ ఉండే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




### పెద్దపల్లి పట్టణం లో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కు 72 నామినేషన్లు

#### ఆకుల వెంకటేష్ ఎన్నికల అధికారి అధికారి

**పెద్దపల్లి,జనవరి29(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గురువారం మొత్తం 63 మంది అభ్యర్థులు 77 నామినేషన్ పత్రాలను దాఖాలు చేసినట్టు ఎన్నికల అధికారి ఉ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు.

### రెండవ రోజు 37 నామినేషన్లు

**సుల్తానాబాద్,జనవరి 29(జనంసాక్షి) :**
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు మున్సిపల్ పరిధిలోని 15 వార్డులను కలుపుకొని 37 నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల పరిశీలకులు తెలిపారు.ఎన్నికల అబ్జర్వర్లు పద్మజ రాణి,సుజాత నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు.



### వేసవి నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

#### మండల అభివృద్ధి అధికారి సత్తయ్య

**ఎల్లారెడ్డిపేట, జనవరి 29, (జనంసాక్షి) :**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాబోయే వేసవి కాలంలో అన్ని గ్రామాలలో మంచినీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల, గ్రామాల అధికారులకు గురువారం ఎంపిడివో సత్తయ్య, సిరిసిల్ల డివిజన్ మిషన్ భగీరథ ఇంట్రా డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పావని, సిరిసిల్ల గ్రిడ్ డివిజన్ మిషన్ భగీరథ డిప్యూటి ఇంజనీర్ రాము, మండల పంచాయితీ అధికారి జోగం రాజు, మిషన్ భగీరథ సహాయక ఇంజనీర్ సంతోష్‌లు సూచించారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలలో సంబంధిత అధికారులు, ఉద్యోగులు ఫిబ్రవరి 1 నుండి 20 వరకు పర్యటించి మంచినీటి ఎద్దడి సమస్యలను గుర్తించి సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలన్నారు. ప్రజలకు నిరంతరంగా నీటి సరఫరా చేయాలంటే సర్పంచులు, కార్యదర్శులు, మిషన్ భగీరథ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వేసవి ముందస్తు ప్రణాలికలతో జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా పని చేస్తుందని ఎంపిడివో సత్తయ్య అధికారులకు సూచించారు.

### ఆర్జీ-2 ఏరియాలో క్వార్టర్స్ కౌన్సిలింగ్

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 29 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-2 యాజమాన్యం గురువారం క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించింది. సీఈఆర్ క్లబ్‌లో జరిగిన క్వార్టర కౌన్సిలింగ్‌కు ముఖ్య అతిధిగా ఆర్జీ-2 ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు హాజరై ఓసీపీ-2, ఎఎల్‌పీ ఉద్యోగులకు క్వార్టర్స్‌ని కేటాయించారు. క్వార్టర్ కోసం 55మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 18మంది ఉద్యోగులు క్వార్టర్లు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సంస్థలో పని చేస్తున్న ప్రతి సింగరేణి ఉద్యోగి యాజమాన్యం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కౌన్సిలింగులో ఏఐటీయూసీ కార్యదర్శి జీగురు రవీందర్, ఏజీఎం పీ. అరవిండ్‌రావు, రక్షణాధికారి సంతోష్ కుమార్, ఎస్టేట్ అధికారి జే.సునిత, డీవైపీఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



### ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ చెస్ ఛాంపియన్షిప్ కు ఎంపికైన వినీల

**ఎలిగేడు, జనవరి 29 (జనంసాక్షి) :**



మండల కేంద్రానికి చెందిన తాటిపల్లి వినీల హైదరాబాదులోని జేఎన్టీయూ లో గురువారం జరిగిన ఇంటర్ యూనివర్సిటీ చదరంగం పోటీలో పాల్గొని ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ చెస్ ఛాంపియన్షిప్ ఉమెన్ 2025 -26 చదరంగం పోటీలకు ఎంపికయింది. ఎంపికైన వినీల వచ్చే నెలలో ఆంధ్రప్రదేశ్ గీతం యూనివర్సిటీ విశాఖపట్నంలో జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ పోటీలలో ఆడనున్నది. ఎంపికైన వినీలను పలువురు గ్రామస్తులు అభినందించారు.

### అగ్రహారం పాలటెక్నిక్ కళాశాలలో నేటి నుండి టైప్ రైటింగ్ పరీక్షలు

**ఎల్లారెడ్డిపేట, జనవరి 29, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు టెక్నికల్ బోర్డు ద్వారా నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలు శుక్రవారం, శనివారం అగ్రహారం పాలటెక్నిక్ కళాశాలలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ ప్రభాకర్ చారీ పర్యవేక్షణలో జరుగుతాయని ఆదర్శ టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ గురువారం తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు లోయర్, హయ్యర్ గ్రేడ్‌లు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు బ్యాచ్‌ల వారిగా రెండు రోజులు జరుగుతాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్, స్కేల్, పెన్ను, ఒరిజినల్ ఆధార్ కార్డు వెంట తీసుకొని పరీక్ష కేంద్రానికి తమ బ్యాచ్ సమయం కన్న గంట ముందు హాజరు కావాలన్నారు.




### ఓమౌజయ ఆశ్రమం ఆధ్వర్యంలో

## ఉచిత మెడికల్ క్యాంపు

**ఎల్లారెడ్డిపేట, జనవరి 29, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని ఓమౌజయ ఆశ్రమం ద్వారా గురువారం రాగట్లపల్లి గ్రామ పంచాయితీ కార్యలయంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఆశ్రమం ద్వారా జిల్లాలోని పలు గ్రామాలలో కొన్ని సంవత్సరాలుగా ఉచిత క్యాంపులు నిర్వహిస్తు పేదలకు ఉచితంగా మందులను పంపిణి చేస్తున్నారు. రాగట్లపల్లి గ్రామంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో హైదరాబాద్ నుండి వచ్చిన వైద్యులు డాక్టర్ లక్ష్మీకాంతం 120 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య, ఉపసర్పంచ్ రాము, ఓమౌజయ ప్రజ్ఞాన క్షేత్రం నుండి పరార్థోమౌజయులు సిద్ధ, భక్తులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను కేటీఆర్ కు అందించిన సర్పంచ్ నరేష్



ముస్తాబాద్ జనవరి 29( జనంసాక్షి) ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామ శివారు లో శ్రీ వేణు గోపాల స్వామి వారి ఉత్సవ కార్యక్రమానికి రావలసిందిగా కేటీఆర్ ను కోరిన బదనకల్ సర్పంచ్ చిగురు నరేష్ ఆహ్వాన పత్రికను కేటీఆర్ కు అందించారు.

# దోబీ ఘాట్ వద్ద వ్యర్థాలు, చెత్తా చెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలి

**కమాన్ సర్పంచ్‌కు వినతిపత్రం అందజేసిన రజక సంఘం నాయకులు**



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని రజక సంఘం దోబీ ఘాట్ వద్ద గత 4,5 సంవత్సరాల నుండి.. చెత్త చెదారం, చికెన్ మటన్ షాప్ వాళ్ళు వ్యర్థాలు పారయడం జరుగుతుంది ఫంక్షన్ హాల్ వాళ్ళు తిన్న ఇస్తారకులు పడేస్తున్నారు...ఉప్పరి సంఘం వాడ డ్రైనేజీ కాలువ కూడా మా దోబీగాట్ భూమి లోకి కలపటం జరిగింది.. ఇవ్వని వేయటం వలన దుర్వాసన రావటం మేము మా కుల వృత్తి చేయలేక చాలా ఇబ్బంది పడుతున్నాం. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్య నారాయణ కి రజక సంఘం నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు జంగపల్లి వెంకటేశం, ఉపాధ్యక్షులు జంగపల్లి ఎల్లయ్య, రజక సభ్యులు పాల్గొన్నారు.

# రెండో రోజు 25 నామినేషన్లు

చొప్పదండి ,జనవరి 29 (జనంసాక్షి): మునిసిపల్ ఎన్నికలలో భాగంగా చొప్పదండి పట్టణంలో 14 వార్డుల అభ్యర్థుల ఎన్నికలకు నిర్వహించే నామినేషన్ల స్వీకరణలో రెండో రోజు 14 వార్డుల నుండి 25 నామినేషన్లు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు.

# నాలుగు లేబర్ కోడుల రద్దుకై జరిగే ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**సింగరేణి యాజమాన్యానికి సమ్మె నోటీసు అందించిన ఎస్‌సిసిడబ్ల్యూయు ఐఎఫ్‌టియు**



జనంసాక్షి రామగిరి: ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె విజయవంతం కై నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో అద్రియాల జి ఎం కే నాగేశ్వరరావు గారికి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ సి సి డబ్ల్యూ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న (ఐ ఎఫ్ టీ యు) మాట్లాడుతూ ...కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ నుండి అమలు చేయబోతున్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లవనిని ఎన్డీఏ హయంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు ఎంత హితవు పలికిన పేడచెవిన పెట్టరన్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మరింత వేగం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గంలో ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ, తమ విధానాలు అమలు చేయడం బిజెపి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సంఘటిత, అసంఘిత కార్మికులు వీధుల్లోకి వచ్చి బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలన్నారు. లేదంటే బిజెపి ప్రభుత్వం మరింత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ఈ సమ్మెను విఫలం చేసి ప్రయత్నం చేస్తుందని చెప్పారు.పోరాడి సాధించిన 8 గంటలను 10 గంటలు చేయదాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 12 సమ్మెకు రాష్ట్రంలో ప్రధానంగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ముందుండి పోరాడితే తప్ప ఈ సమ్మె విజయవంతం కాదని కార్మికులందరూ ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూ యు నాయకులు నాగరాజు, రాకేష్, రవీందర్, శివ, రాజు, శ్రీకాంత్ దితరులు పాల్గొన్నారు.



# గోల్డ్ మెడల్ సాధించిన శ్రావ్యంజలి..

గోదావరిఖని, జనంసాక్షి : తెలంగాణ రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో లో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ? 2025-26 రాష్ట్ర స్థాయి పోటీల్లో హైదరాబాద్‌లో జరిగిన బాక్సింగ్ పోటీలలో సిగిరి శ్రావ్యాంజలి గోల్డ్ మెడల్ సాధించి ఘన విజయం సాధించింది. ఈ అద్భుత విజయంతో పాఠశాలకే గర్వకారణంగా నిలిచిన శ్రావ్యాంజలిని ప్రిన్సిపల్ పి. సదానందం, ఉపాధ్యాయులు అభినంది అందించారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఈ నెల 31 నుంచి సిఎం కప్ క్రీడా పోటీలు..

**రామగుండం ఎంఈఓ జింక మల్లేశం..**



గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలను గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి జింక మల్లేశం తెలిపారు. జనవరి 31 న శనివారం బాలికలు, మహిళలు కబడ్డీ, కోకో, వాలీబాల్,అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నామని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి 2న సోమవారం బాలురు పురుషులకు కబడ్డీ, కోకో, వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడునని అయన తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారు లను నియోజకవర్గం స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడలో పాల్గొనేవారు తప్పక సీఎం కప్ రిజిస్ట్రేషన్ ఫారం ఆధార్ కార్డు జిరాక్స్ తమ వెంట తీసుకు రావాలని ఆయన కోరారు. రిజిస్ట్రేషన్ చేయనివారు పోటీలో పాల్గొనుటకు అనుమతి లేదు అనే విషయాన్ని గమనించగలరని అయన స్పష్టం చేశారు. వివరాల కై క్లస్టర్ ఇంచార్జ్ ఎం రమాదేవి ఫిజికల్ డైరెక్టర్ ని సంప్రదించాలని తెలుపారు. మరిన్ని వివరాలకు ఈ మొబైల్ నెంబర్ 9491480393 లో సంప్రదించాలని అయన కోరారు.

# పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయంలో ఏర్పాటు చేయాలని వినతి..

**గ్రంథాలయాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్న సర్పంచ్ అకవరం భవాని**

చిగురుమామిడి జనవరి29 (జనంసాక్షి): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని గ్రంథాలయంలో యువతకు కాంపిటేషన్ పరీక్షలకు కావలిసిన పుస్తకాలు,విద్యార్థులకు కావలిసిన అన్నిరకాల బుక్స్ అందుబాటులోనికి తీసుకురావాలని జిల్లా గ్రంథాలయ అధికారిని స్థానిక లైబ్రేరియన్ కు వినతి పత్రం అందజేశారు.ప్రస్తుతం చిగురుమామిడి గ్రంథాలయంలో అన్నిరకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని యువతకు తెలిపారు.గ్రంథాలయంలో మూత్రశాలలు లేనందున త్వరలో వాటిని నిర్మాణం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మిరాజు యాదవ్,వార్డుసభ్యులు రాకం అంజవ్వ,శివాంజనేయులు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# మొండిబాకాయాలను త్వరగా వసూలు చేయాలి: సీసీ స్వామిగౌడ్

పెద్ద కొడప్గల్ జనవరి 29 (జనంసాక్షి): మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో గురువారం మండల సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ సీసీ స్వామిగౌడ్ మాట్లాడుతూ.. 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, వికలాంగులతో నూతన సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామ సంఘాలలో ఇదివరకు కట్టని మొండిబాకాయాలను త్వరగా వసూలు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ఐకేపీ భవనం కోసం ఎన్ఆర్ఈజీఎస్ కింద 10 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఆహార ఉత్పత్తుల కోసం అనగా పిండి వంటల వృత్తుల కోసం 40,000 రూపాయల వరకు సంఘం తరపున లోను ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీసీ అంజయ్య, గ్రామ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు మహిళకు అరుదైన చికిత్స చేసి విజయవంతం చేసిన వైద్య బృందం

### - వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్



**పెద్దపల్లి,జనవరి 29(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణానికి చెందిన 46 సంవత్సరాల ఒక మహిళకు గర్భసంచిలో అధిక మొత్తంలో గడ్డలు ఏర్పడి బాధపడుతూ ఉండగా. సదరు మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం తో గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ సదరు పేషెంట్ ను పరీక్షించి ఆపరేషన్ చేయాలని నిర్ణయించి , వెంటనే ఆ మహిళకు అత్యవసర శస్త్ర చికిత్స చేసి గర్భసంచిని మరియు అందులోని గడ్డలను తీసివేయడం జరిగింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ అనసూయ, డాక్టర్ రవళిక మరియు డాక్టర్ కృష్ణవేణి. అదేవిధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన 23 సంవత్సరాల మహిళ గత రెండు సంవత్సరాలుగా కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో (13.5 ఎం ఎం)స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది, మరియు ఈ మహిళకు మూడు నెలల క్రితం సిజేరియన్ జరిగి మూడు నెలల బిడ్డ ఉంది. ఈ మహిళ గురించి పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కి చెప్పి సదరు మహిళకు పెద్దపల్లి ప్రభుత్వా సుపత్రిలోనే వైద్యం అందేలా చేయండి అని చెప్పారు. గురువారం వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేసి అధునాతన పద్ధతిలో డా. అమర సింహా రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము మరియు డాక్టర్ స్వాతి. ఈ రెండు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్మూర్, భీంగల్ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాద్ బ్యూరో,జనంసాక్షి జనవరి 29 :**
ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. నామపత్రాల స్వీకరణ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేశారా, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామపత్రాలు తెలుగు, ఆంగ్లం, హిందీ భాషలలో అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఆర్మూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో పలు లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవైనా సందేహాలు ఉంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, అనవసర తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా రీపోలింగ్ కు అవకాశం కల్పిస్తే, సంబంధిత మున్సిపల్ కమిషనర్లను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియలో నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ, జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. చివరి రోజైన శుక్రవారం అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలు ఉన్నందున, ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా అప్రమత్తతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. కాగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు, అన్ని పార్టీల వారు ఎన్నికల నియమావళిని తు.చ తప్పక పాటించాలని అన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులుగా.నామినేషన్లు దాఖలు చేస్తున్న వారు, నిర్ణీత గడువు లోపు బీ.ఫారం సమర్పించాలని, లేని పక్షంలో వారిని స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ కమిషనర్లు ఉమా మహేశ్వర్, గంగాధర్, స్థానిక అధికారులు ఉన్నారు.





## హనుమంతుని పేట సమ్మక్క సారలమ్మ జాతరలో గాయత్రి డిగ్రీ మరియు పి.జీ కళాశాల ఎన్.ఎస్. ఎస విద్యార్థుల సేవలు

**పెద్దపల్లి,జనవరి 29(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలోని స్థానిక గాయత్రి డిగ్రీ ౘ పి.జి.కళాశాలకు చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గురువారం హనుమంతుని పేట సమ్మక్క సారలమ్మ జాతరలో సేవలు అందించారు.పోలీసు శాఖ వారికి సహాయకరంగా ఉంటూ భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలైన్లు నిర్వహించడం, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు.సమ్మక్క సారలమ్మ దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవలు అభినందించారు, పెద్దపల్లి సి. ఐ. కే ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ మల్లేష్,ఏ. ఎస్. ఐ. తిరుపతి,జాతర కమిటీ చైర్మన్ సుధాకర్ రావు , సర్పంచ్ ఎం శ్రీనివాస్ గౌడ్,కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ ,ప్రిన్సిపాల్ జె.రవిందర్ ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ.సమద్ మరియు అధ్యాపకబృందం విద్యార్థుల సేవలు అభినందించారు.

## తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన సూర శ్యామ్, గొట్టం మహేష్

**సుల్తానాబాద్,జనవరి 29 (జనంసాక్షి) :**





మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు జనరల్ స్థానానికి విద్యార్థి జేఏసీ సీనియర్ నేత సూరశ్యామ్, గొట్టం మహేష్ గురువారం కౌన్సిలర్ అభ్యర్థులుగా,నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సూరశ్యామ్ మాట్లాడుతూ, 9వ వార్డు ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 9వ వార్డు ప్రజలకు అందుబాటు లో ఉంటూ సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని, 9వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సూ ర శ్యామ్ స్పష్టం చేశారు. 9వ వార్డులో గొట్టం మహేష్ తన నామినేషన్ను దాఖలు చేశారు. 9వ వార్డులో గతంలో దివంగత కీర్తిశేషులు గొట్టం మల్లయ్య చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని బారి మెజార్టీతో గెలిపించాలని గొట్టం మహేష్ 9వ వార్డు ప్రజలను కోరారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29 (జనం సాక్షి)
నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని,జిల్లాలో ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని,సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, మనోభావాలు కించపరిచే పోస్టులపై కఠిన చర్యలు తీసుకుంటామని,శాంతిభద్రతల విషయంలో రాజీ లేదని ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని,జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర అన్నారు.మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గురువారం సందర్శించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, బారికేడ్లు మరియు పోలీస్ బందోబస్తును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మంది రావడం, నినాదాలు చేయడం లేదా ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయడం, ఇతరుల మనోభావాలను కించపరిచేలా పోస్టులు పెట్టడం లేదా మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా కార్యాలయములో ప్రత్యేక బృందం ప్రతి పోస్టును నిశితంగా గమనిస్తుందని తెలియజేశారు.జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఎస్పీ పునరుద్ఘాటించారు. శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై ఉపేక్షించే ప్రసక్తే లేదని, ప్రజలు లేదా అభ్యర్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ నామినేషన్ కేంద్రాల పరిశీలన కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్హెచ్ఓ శ్రీహరి, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.